రాములు, మళ్లీ నవ్వుడు గాకుండా నవుతా.

"ఇక సాల్లే వూరుకో!" అంది అలివేలు, రెండు సేతుల్తో మోకాళ్ళను వాటేసుకుంటా.

"ఎర్రకోక గట్టావే!" అన్నాడు రాములు.

"సాల్లే వూరుకో!" అంది అలివేలు, వొళ్లో తలవాసుకుంటా. కోక కట్టుకోటం మొదలు పెట్టిన అలివేలుకు వొక్కపాలి ఎర్రకోక వొళ్లంతా పీకినట్టయింది.

"రాగవయ్య మళ్లీ సికాకొలకొచ్చాడా?" కూసేపుండి అన్నాడు రాములు, తుబుక్కున వుమ్మేస్తా.

"అది జిమ్మడ! ఆకి పుటమార! సచ్చినోడికి దెబ్బకు దెయ్యం టారింది! అనాడు నువు నన్ను రచ్చిందావు! అడు నా కోకబట్టుకుని లాగుతాడని నాకు తెలవనన్నా తెలవదు! చింబోతు! అక్కుపచ్చి! నవు గుద్దినగుద్దకు సావిదెత్తుకు ఎగిరిపడ్డాడు - యిహిహిహి! మొన్న నేను కోమటి దుకాణానికి ఎల్తావుంటే ఎదరపడి కొరకొర సూత్తాపొయ్యాడు!" అంది అలివేలు

అనాడు తను సెరవులో బట్టలు గుంజుకుని వొస్తావుంటే సెరువుపక్కన గొడ్డసావిడి పెండెందగ్గిర అందాతలే నుంచుండ పెదబసవయ్య తమ్ముడు రాగవయ్య "ఇదిగో, బంతిపూలు కావాలా? గొబ్బిపూలుగూడా వుండయ్ కోసుకుపో" అని తనని నిలేసి పూచాడు. అంతక్కిందటి దినం తను సెరువు నుంచి తిరిగొస్తూ పెదబసవయ్యగారి గొడ్డసావిడి ముంగల బంతిపూలు, గొబ్బిపూలు యిరగ బూసుండం పెండెంలోంచి సూసి, కూసేపు తచ్చాడి యింటికి పోయింది. ఆదినం రేతిరి రోసెడంత బంతిపూలు కల్లోకొచ్చినై తనకు.

"పూం, కోసుకో!" అన్నాడు రాగవయ్య. తను సల్లగా పెండెందాటి సావిడి ముంగల కెల్లి నాలుగు బంతిపూలు వొళ్లో ఏసుకుందోలేదో రాగవయ్య ఎక్కడ్నే వొచ్చి తనకోక బట్టుకొని సావిట్లోకి గుంజుతుండాడు! తనకి కాళ్లొనికినై! వొళ్లు సెమట గారింది!

ఒదల మంది తను.

"ఎహెరా" అన్నాడు రాగవయ్య గట్టిగా గుంజుతా.

పెండెం పెటపెటమని ఆ ఇగిహం అయ్యాయి సుక్కకమల్లే వొచ్చిన రావటం 'తథీమని' వొక్క గుద్దుగుద్దేతలికి దున్నకుంకులాలే ఎగిరికిందపడ్డాడు రాగవయ్య.

